

# పుస్తక పరిచయం




*Author:*
***JUBV Prasad***
***10401, North Blaney Avenue***
***Cupertino***
***CA 95014, USA***
***408-202-4704***
***jubv@yahoo.com***
***Copies available at Navodaya Book House***

అమెరికాలోని ప్రవాసాంధ్ర రచయితల్లో సొంతగొంతు వున్న రచయితగా జె.యు.బి.వి.ప్రసాద్ సీరియస్ పాఠకులకి సుపరిచితులే. వీరి కథల్లో రొటీన్ సంఘటనలు, రొటీన్ కథాంశాలు ఉండవు. రచయిత ముందు మాటలో చెప్పారు "ఈ కథలన్నింటికీ ఆధారం: నా అనుభవాలూ, జ్ఞాపకాలూ, ఇతరులు చెప్పగా విన్నవీ, స్వయంగా చూసినవీ.." అని. అలానే "రామాయణ విషవృక్షం చదివాక తర్కంతో ఆలోచించడం నేర్చుకుని నాస్తికుడిగా మారిపోయాను" అని కూడా తనగురించి పరిచయం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో వీరి కథలని పరిశీలిస్తే అన్నింటిలోనూ రచయితకి గల నిబద్ధత, తాను నమ్మిన విలువలకి కట్టుబడిఉండే దృఢనిశ్చయం ప్రతి వాక్యంలో కనిపిస్తాయి. ఏ ఒక్క కథా ఊహాజనితంగా, కాల్పనిక జగత్తునుంచి ఊడిపడినట్లనిపించదు. అన్ని సంఘటనలకీ ఒక మూలం, నేపథ్యం ఉన్నట్టు సుస్పష్టంగా తెలుస్తుంది. అందుకే రచయిత వాదంతో ఏకీభవించినా ఏకీభవించకపోయినా రచయిత నిజాయితీని మాత్రం అభినందించి తీరాలనిపిస్తుంది. అమెరికా జీవన విధానాలగురించి (ఆ కుటుంబంతో ఒక రోజు, పోలీసాయన, అమెరికాలో రుబ్బురోలూ..), మూఢనమ్మకాలు, ఆచారాలు, అలవాట్ల గురించి ( మైల, మంత్రాలకి శక్తి ఉందా, నాస్తికభర్త, విధాయకం, జన్మదినరాహిత్యం, చాదస్తం..) రచయిత సృష్టించిన సన్నివేశాలు, పాత్రలూ పాఠకుణ్ణి ఆలోచింపచేస్తాయి. అలానే దిగువ మధ్యతరగతి జీవితాల్లో పెరిగే పిల్లల మనస్తత్వాల గురించిన కష్టార్జితం, ప్రశ్న, భయం..భయం, పుస్తకం .. లాంటి కథలు కరుణరసాత్మకంగా సాగుతాయి. పుస్తకంలోని 20 కథలూ చదవడం పూర్తయే సరికి రచయిత ఏ కథ వ్రాసినా ఒక ప్రయోజనాన్ని ఆశిస్తారన్న విషయం స్పష్టమౌతుంది. మంచి పుస్తకం చదివామన్న తృప్తి మిగులుతుంది.

***




**పుట్టిన వూరు కన్నతల్లితో సమానం అంటారు.** కన్నతల్లిమీద ఎంత మమతానురాగాలు ఉంటాయో పుట్టిన గడ్డమీద కూడా అంతే అవ్యాజాను రాగాలు ఉండడం అతి సహజం. ఈ పుస్తక రచయిత్రి కోరుపోలు కళావతిగారికి తమ విజయనగరం అంటే అంతులేని అభిమానమని ఈ పుస్తకం ఋజువుచేస్తుంది. విజయనగరం పట్టణాన్ని వివిధ కోణాల్లో దర్శిస్తూ ఈ పుస్తకం రచించారు. విజయనగరంలోని వివిధ చారిత్రిక ప్రదేశాల గురించి, విజయనగరం నేల మీద పరిఢవిల్లిన సంగీత సాహిత్య ప్రతిభావంతులగురించి రచయిత్రి తనదైన విలక్షణ శైలిలో వివరించారు. ఘంటసాల, సుశీల, శ్రీశ్రీ, గురజాడ, చాగంటి..ప్రభృతుల గురించిన అధ్యాయాలు ఈ పుస్తకంలో ఉన్నాయి. అలానే పుణ్యగిరి, రామతీర్థం, సరస్వతీ ఆలయం, సంస్కృత కళాశాలల గురించి కూడా వ్రాశారు. చారిత్రక సత్యాలు, వాస్తవాల చిత్రణకంటే రచయిత్రి స్పందనలు, భావావేశాలు ఎక్కువగా కనిపిస్తాయి ఈ అధ్యాయాల్లో. ఘంటసాల గురించి మూడు అధ్యాయాలు, గురజాడ గురించి రెండు అధ్యాయాలు వ్రాయడంలో రచయిత్రికి సంగీత సాహిత్యాల పట్ల గల మక్కువని సూచిస్తుంది. అలానే వీలైనన్ని చోట్ల సంగీతం, సాహిత్యాల గురించి రచయిత్రి తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. అందులో మచ్చుకు ఒకటి రెండు "శతకోటి భావాలు బలికించె సరిగమ మధురిమలు చిలికి ఎనలేని రాగాలకు రారాజై.అణిగి మణిగి ఆలపించి ఆమని కోకిలై పాటల పర్ణశాలలో కవిత కోకిలై భారతావనికే పరవశింపజేసే గాన మాధుర్యంతో ఆనంద సాగమైనది ", " రసమయ రసానందమే పల్లవించే కళావిష్కరణ రమణీయ కమనీయ కావ్య గీతాంజలై, సున్నితమైన సాహిత్య లలితమై సంగీతం నిత్య జీవన వాహిణై సాగే సాహితే  సమృద్ధి జీవనది విరిసే అలల గీతాలై గాయకుని హృది నిశిదైన నిద్రపోదు." ఇలా సాగుతాయి వర్ణనలు, హృదయ స్పందనలు. అచ్చుతప్పులసరి చేసి ఉంటే వాక్యాలు కాస్త తేలికగ అర్థమవడానికి అవకాశాలు ఎక్కువగా ఉండేవి.

***

*Author:*

***Korupolu Kalavathi***
***Kala Nilayam***
***Kamakshi Nagar***
***Vizianagaram***
***India***

ఈ శీర్షికలో తమ పుస్తక పరిచయాలు ప్రచురింపబడాలనుకునే వారు, తమ పుస్తకాలు ఒక్కొక్క కాపీని క్రింది ఎడ్రసుకి మెయిల్ చెయ్యవలసిందిగా 'కౌముది' విజ్ఞప్తి చేస్తోంది.

**Editor,**
**KOUMUDI(Web Monthly)**
**4251 - Escudo Ct**
**Dublin -  CA 94568,USA**